క్లుప్తంగా

పీహెచ్‌సీలో తనిఖీ



ఉద్యోగులతో మాట్లాడుతున్న డాక్టర్ రామారావు

ముదిగొండ: ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎన్‌సీడీ జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రామారావు, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ వెంకటరమణ సోమవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా రికార్డులను పరిశీలించాక ఎన్‌సీడీ ప్రోగ్రామ్, రక్తపరీక్షల వివరాలు తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల వ్యాప్తి నేపథ్యాన నిరంతరం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఆతర్వాత ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సేవలపై సమీక్షించారు. వైద్యాధికారి అరుణాదేవి, ఉద్యోగులు మధుసూదన్‌రావు, రాణి, లత, పద్మావతి పాల్గొన్నారు.

కర్రీ పాయింట్ ప్రారంభం

వైరా: వైరా మున్సిపాలిటీలో ఇందిరా మహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన మన వైరా క్యాటరింగ్ – కర్రీ పాయింట్‌ను సోమవారం మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. వినియోగదారులకు రుచికరమైన, నాణ్యమైన కర్రీస్ అందించాలన్నారు. మున్సిపాలిటీ ప్రజలు ఈ ఇందిరా మహిళ శక్తి యూనిట్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ చింతల వేణు, మెప్మా టీఎంసీ వెంకటేశ్వర్లు, ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీను, కాంగ్రెస్ నాయకులు హరినాథ్, కొండలు, సిబ్బంది పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం

చింతకాని: మండలంలోని రాఘవాపురం గ్రామంలో ఓ వివాహిత అదృశ్యమైనట్లు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సోమవారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వివాహిత ఈనెల 21న అదృశ్యమైనట్లు ఆమె భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై నాగుల్‌మీరా కేసు నమోదు దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

ఓపెన్‌స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం

కల్లూరు: తెలంగాణ సార్వత్రిక విద్యా పీఠము ద్వారా 2024–25 సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్లు అపరాధ రుసుముతో ఈ నెల చివరి వరకు అవకాశం ఉన్నట్లు విజ్ఞాన్ విద్యానికేతన్ ఏఐ ఎస్‌కే ఇస్మాయిల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగలవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు విజ్ఞాన్ విద్యాలయం, కల్లూరు, ఏఐ కోఆర్డినేటర్, ఎస్‌కే ఇస్మాయిల్ నంబర్లు 9985835115, 7093554882 ను సంప్రదించాలని కోరారు.

వైద్య శిబిరం విజయవంతం

సత్తుపల్లిరూరల్: మండలంలోని గంగారం పీహెచ్‌సీ ఆధ్వర్యాన పలు గ్రామాల్లో నిర్వహించిన వైద్య శిబిరం విజయవంతమైంది. శిబిరంలో వైద్యాధికారి ఆర్.అవినాష్ రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, ఏఎన్‌ఎంలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

స్త్రీ శక్తి భవన నిర్మాణ పనులు పరిశీలన

చింతకాని: మండలంలోని స్త్రీ శక్తి భవన నిర్మాణ పనులను తహసీల్దార్ కూరపాటి అనంత రాజు సోమవారం పరిశీలించి.. పనులను త్వరిగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పూర్ణయ్య, ఐకేపీ ఏపీఎం తిరుమలరావు, తదితరులు పాల్గొన్నారు.

కారకులపై చర్యలు తీసుకోవాలి

కొణిజర్ల: జయరాజు మరణానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని మాల మహానాడు గౌరవ సలహాదారు గుంతేటి వీరభద్రం, రాష్ట్ర నాయకుడు రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కనకరాజులు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని రామచంద్రాపురం గ్రామంలోని జయరాజు ఇంటిని పరిశీలించి.. కుటుంబ సభ్యులతో మాట్లాడారు. జయరాజు ఇంటిని ఆక్రమించి, వేధింపులకు గురిచేసి, మరణానికి కారుకులైన అగ్రవర్ణ వ్యక్తులపై చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పోలీస్ ఉన్నతాధికారులను కలిసి మృతుడి కుటుంభానికి న్యాయం చేయాలని, దోషులను శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఎర్ర గంగాధర్, పెరుమాళ్ళపల్లి భాస్కర్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

సొంత ఖర్చులతో రహదారికి మరమ్మతులు

ఎర్రుపాలెం: మండలంలోని రామన్నపాలెంలో ఇటీవల కురిసిన తుఫాన్‌కు దెబ్బతిన్న రహదారిని కాంగ్రెస్ నాయకుడు బొబ్బిళ్లపాటి నాగేశ్వరరావు సొంత ఖర్చులతో మరమ్మతులు చేయించారు. దీంతో పలువురు రైతులు అభినందించారు. కార్యక్రమంలో బాబురావు, లింగారెడ్డి, వెంకటేష్ రెడ్డి, లోకయ్య, నందిగామ సందీప్, శ్యామ్, కాంతారావు, మోషే, చిన్న రవి, దానయ్య, రమేష్, కనకరత్నం తదితరులు పాల్గొన్నారు.

పోషకలోపం ఉండొద్దు..



సత్తుపల్లిరూరల్: రామానగరంలో మాట్లాడుతున్న సీడీపీఓ కనకదుర్గ

సత్తుపల్లిరూరల్: చిన్నారుల్లో పోషకలోపం ఉండకుండా పోషకాహారం అందించాలని ఐసీడీఎస్ సీడీపీఓ కనకదుర్గ అన్నారు. సోమవారం మండలంలోని రామానగరంలో నిర్వహించిన పోషణ అభియాన్ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రసన్న కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ మహాలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు సర్వేశ్వరి, సౌభాగ్యం, భారతి, సుజాత, రాధ, స్వాతి, వైద్య సిబ్బంది, ఆయాలు పాల్గొన్నారు.

● **వేంసూరు:** అంగన్‌వాడీ కేంద్రా ద్వారా బాలింతలకు, గర్భిణులకు అందించే ఆహారంలో పిండి పదార్థాలు, మాంసకృతులు, విటమిన్లు, కాల్షియం పోషక విలువలు కలిగిన పౌష్టికాహారం ఉంటుందని సీడీపీఓ కనకదుర్గ అన్నారు. సోమవారం వెంకటాపురం సెక్టర్ పరిధిలోని కందుకూరులో పోషణ మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సామూహిక సీమంత వేడుకలు, అక్షరాభ్యాసాలు నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ వసంత రాణి, భవాని, గ్రామ పెద్దలు ప్రభకర్‌రెడ్డి, వెంకటప్పరెడ్డి, వెంకటరెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



వేంసూరు: కందుకూరులో..

● **తల్లాడ:** మండలంలోని మల్లవరం గ్రామంలో సోమవారం పోషకాహార మాసోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పోషకాహారంపై అవగాహన కల్పించారు. గర్భిణులనకు సీమంతం నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె.సత్యావతి, అంగన్‌వాడీ టీచర్లు నాగేంద్రమ్మ, కె.నందిని, సుభాషిని, సత్యావతి, రాజ్యలక్ష్మి, వరలక్ష్మి, హరిబాబు పాల్గొన్నారు.

ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరణ



మాట్లాడుతున్న తహసీల్దార్ ఉషాశారద

ఎర్రుపాలెం: మండలపరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పలువురి నుంచి తహసీల్దార్ ఉషాశారద దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. కార్యక్రమంలో విద్యుత్ ఎండీఓ సురేందర్, ఏఈ అనూష తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో మూడే దరఖాస్తులు..

ముదిగొండ: ముదిగొండ మండలపరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో రెండు రెవెన్యూ సమస్యలకు సంబంధించినది కగా.. మరొకటి నీటిపారుదలశాఖకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ సునీత ఎల్జిబెత్ తెలిపారు.

రైతువేదికలో..

ఎర్రుపాలెం: మండలకేంద్రంలోని రైతువేదికలో సోమవారం రుణమాఫీ కాని రైతుల నుంచి ఏఓ రాధ దరఖాస్తులను స్వీకరించి ఆన్‌లైన్ చేశారు. అనంతరం రేషన్‌కార్డులు లేని రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణ ప్రక్రియ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ బాలకృష్ణ తదితరులున్నారు.

చెరువు ఆక్రమణపై ఫిర్యాదు..



తహసీల్దార్ అనంతరాజుకు ఫిర్యాదు చేస్తున్న రైతులు

చింతకాని: మండలంలోని తిమ్మినేనిపాలెం గ్రామ రైతులు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో చెరువు ఆక్రమణపై సోమవారం తహసీల్దార్ కూరపాటి అనంత రాజుకు ఫిర్యాదు చేశారు. సుమారు 15 ఎకరాల మేరకు ఆక్రమణకు గురైన చెరువును కాపాడాలని రైతులు కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పూర్ణయ్య, గ్రామపెద్దలు రైతులు పాల్గొన్నారు.

వరద బాధితులకు అండగా..

కాంగ్రెస్ ఆధ్వర్యంలో రూ.25వేలు..



మంత్రి పొంగులేటికి చెక్కు అందిస్తున్న లక్కినేని రమేష్, తదితరులు

కల్లూరురూరల్: వరద బాధితులను ఆదుకునేందుకు కల్లూరు కాంగ్రెస్ నాయకుడు లక్కినేని రమేష్ రూ.25వేల చెక్కును.. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి క్యాంప్ కార్యాలయంలో సోమవారం అందించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసరెడ్డి, కిరణ్‌కుమార్ ఉన్నారు.

బియ్యం వితరణ..



తల్లాడ: లక్ష్మీపురంలో దయానంద్‌కు బియ్యాన్ని అందజేస్తున్న గ్రామస్తులు

తల్లాడ: మండలంలోని లక్ష్మీపురంలో బాధితుల సహాయార్థం మాజీ సర్పంచ్ ఓబుల సీతారామిరెడ్డి ఆధ్వర్యంలో సేకరించిన 8 క్వింటాళ్ల బియ్యాన్ని కాంగ్రెస్ నాయకుడు మట్టా దయానంద్‌కు అందించారు. బిల్లుపాడులో నాలుగు క్వింటాళ్ల బియ్యాన్ని వరద బాధితులకు అందించారు. కార్యక్రమంలో సైదులు, వెంకటనారాయణరెడ్డి, రామకృష్ణారెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం

మధిర జెడ్పీ పాఠశాల విద్యార్థులకు..



విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందిస్తున్న దృశ్యం

మధిర: ఇటీవల ముగిసిన మండలస్థాయి పాఠశాల క్రీడల్లో సత్తా చాటిన హరిజనవాడ జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినులకు పుర ప్రముఖులు, పాఠశాల ఉపాధ్యాయులు రూ.15వేల నగదు ప్రోత్సాహం అందించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం విజయశ్రీ, వ్యాయామ ఉపాధ్యాయుడు చైతన్య విద్యార్థినులను అభినందించారు. అనంతరం దాతలకు ధన్యవాదాలు తెలిపారు.

జోనల్ క్రీడలకు విద్యార్థులు..

ఈ నెల 25 నుంచి మధిరలోని టీవీఎం బాలికల హైస్కూల్‌లో నిర్వహించే జోనల్ క్రీడలకు మధిర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఎంపిక కాగా.. వారికి ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

కేజీ సిరిపురం జెడ్పీహెచ్‌లో..

వైరారూరల్: మండలంలోని కేజీ సిరిపురం జెడ్పీహెచ్‌లో గత ఏడాది పది పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు కందిబండ బాలమురళీకృష్ణ జ్ఞాపకార్థం ఆయన భార్య శైలజ తమ ఇద్దరు కుమారులు రాజేష్, రాకేష్‌ల ఆర్థిక సాయంతో సోమవారం నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. ప్రథమ స్థానం సాధించిన కూరకులు ఉమేష్ రూ.11 వేలు, ద్వితీయ విద్యార్థి నిక్కత్‌కు రూ.6వేలు, తృతీయ స్థానం పొందిన మీనాక్షికి రూ.4 వేల ప్రోత్సాహం అందించారు. కార్యక్రమంలో శ్రీధర్, శ్రీనివాస్, పుల్లయ్య, లతీఫ్, బాబు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాలు వితరణ..

పెనుబల్లి: సత్తుపల్లికి చెందిన ఆయుర్వేద వైద్యురాలు సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్టు ఫౌండర్ కొనకళ్ల సుధారాణి పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు వితరణగా అందజేశారు. మండల పరిధిలోని లింగగూడెం, వావిళ్లపాడు, యడ్లబంజర్, శ్రీనివాసపురం గ్రామాల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలోని 50 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు, కంపాక్స్ బాక్సులు వితరణగా అందజేశారు.

పంటల పరిశీలన



యజ్ఞనారాయణపురంలో వరి పొలాలను పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

కల్లూరురూరల్: సీతారామ సాగర్ ప్రాజెక్టు నీరు విడుదల చేసి ఎండిపోతున్న పంటలను కాపాడాలని తెలంగాణ రైతు సంఘం డిమాండ్ చేసింది. సోమవారం యజ్ఞనారాయణపురంలో వరి పొలాలను తెలంగాణ రైతు సంఘం అధ్యక్షుడు బొంతు రాంబాబు, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు తన్నీరు కృష్ణార్జున్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాగార్జునసాగర్ జలాలు సరఫరా చేయలేని పరిస్థితుల్లో ప్రత్యామ్నాయంగా రూపొందించిన సీతారామ సాగర్ ప్రాజెక్టునీటిని కాల్వ ద్వారా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు సామినేని హనుమయ్య, మండేపూడి నాసరయ్య, పాములపాటి రమేష్, సామినేని వీరభద్రం, వంశీ, రామకృష్ణ పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

తల్లాడ: నాగార్జున సాగర్ జలాలనువిడుదల చేసి రైతులను ఆదుకోవాలని బీఆర్‌ఎస్ నాయకులు సోమవారం ర్యాలీ నిర్వహించి తల్లాడ జల వనరుల శాఖా డివిజన్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. మండలంలోని గ్రామాల్లో సాగు చేసిన వరి, మెట్టపంటలను కాపాడాలని రైతులు కోరారు. అదే విధంగా వర్షాలకు నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.20 వేలు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎన్నెస్పీ ఏఈకీ వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ ఎంపీపీ శ్రీనివాసరావు, మండల పార్టీ కార్యదర్శి వెంకటలాల్, మాజీ ఎంపీటీసీ సభ్యులు, జోనల్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మున్సిపల్ వాహనాలకు జీపీఎస్



ట్రాక్టర్లకు జీపీఎస్ అమరుస్తున్న మున్సిపల్ కమిషనర్ వేణు

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని చెత్తను డంప్ చేసే ఆటోలకు, ట్రాక్టర్లకు సోమవారం మున్సిపల్ కమిషనర్ చింతల వేణు జీపీఎస్ మిషన్లను ఏర్పాటు చేయించారు. మొత్తం ఎనిమిది ఆటోలు, 11 ట్రాక్టర్లకు జీపీఎస్ మిషన్లను అమర్చారు. డ్రైవర్లు ఎక్కడ కూడా సమయాన్ని వృధా చేయకుండా చెత్త సేకరించి పనులు చేపట్టాలనే ఉద్దేశ్యంతో జీపీఎస్ మిషన్లు అమర్చినట్లు ఆయన తెలిపారు.

ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి: సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి సోమవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర నీటిపారుదల శాఖామంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. నియోజకవర్గంలోని నీటి వనరుల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. ఆమె వెంట కాంగ్రెస్ నాయకులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి ఉన్నారు.

టాస్క్‌ఫోర్స్ అధికారుల సమావేశం

కల్లూరురూరల్: కల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీడీఓ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ అధికారుల సమావేశం నిర్వహించారు. కల్లూరు మండలంలో వివిధ శాఖల పనితీరు, గతంలో నిర్దేశించిన లక్ష్యాలు, అభివృద్ధి పనులకు సంబంధించి వివిధ శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యుత్‌శాఖ, మిషన్ భగీరథ, ఐసీడీఎస్, ఆర్‌అండ్‌బీశాఖ, వైద్య, ఆరోగ్యశాఖ, పంచాయతీరాజ్‌శాఖ, వ్యవసాయశాఖ, సాంఘీక సంక్షేమశాఖ, జలవనరుల శాఖ, ఐకేపీ, ఉపాధిహామీ పథకం, విద్యాశాఖల మండల స్థాయి అధికారులు ప్రగతి నివేదికలను సమర్పించారు. రాబోయే వారంలో చేపట్టబోయే కార్యక్రమాలకు సంబంధించి ప్రణాళికలు రూపొందించారు. ఈ సమావేశంలో విద్యుత్‌శాఖ ఏఈ గణేష్, ప్రభుత్వ వైద్యులు డాక్టర్ నవ్యకాంత్, ఐసీడీఎస్ సీడీపీఓ నిర్మలజ్యోతి, సూపర్‌వైజర్లు సత్యవతి, భవాని, ఎంపీఓ సురేష్‌బాబు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయాలి

ఎర్రుపాలెం: పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను ప్రభుత్వం భర్తీ చేయాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు యలమద్ది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం మండలకేంద్రంలోని ఎస్‌జేఎం జూనియర్ కళాశాలలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు కావొస్తున్న ఇచ్చిన హామీలు ఇంకా పెండింగ్‌లో ఉండటం శోచనీయమన్నారు. అనంతరం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోగా.. మండల కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా బొగ్గుల మదన్‌మోహన్‌రెడ్డి, పాటి బాలకృష్ణ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రంగారావు, బ్రహ్మారెడ్డి, శేఖర్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

యూవిన్‌లో నమోదు చేయండి

సత్తుపల్లిటౌన్: ప్రతి బుధ, శనివారాల్లో నిర్వహించే జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలోని డోస్‌ల వివరాలను యూవిన్ యాప్‌లో నమోదు చేయాలని గంగారం పీహెచ్‌సీ వైద్యాధికారి అవినాష్ అన్నారు. సోమవారం సత్తుపల్లిలో యూవిన్ యాప్ వినియోగంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. బేబీపేరు, ఆధార్ నంబర్, ఫోన్ నంబర్లతో టీకా వేసిన డోస్‌ల వివరాలను ఆన్‌లైన్‌లో యూవిన్ యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు వెంకటేశ్వరరావు, శారారాణి, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి



మాట్లాడుతున్న తహసీల్దార్ సునీత ఎల్జిబెత్

ముదిగొండ: ఓటరుజాబితా ఇంటింటి సర్వేని త్వరితగతిన పూర్తిచేయాలని తహసీల్దార్ సునీత ఎల్జిబెత్ బీఎల్‌ఓలకు సూచించారు. సోమవారం స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన బీఎల్‌ఓల సమావేశంలో ఆమె మాట్లాడారు. తప్పులు లేకుండా సర్వే నిర్వహించాలన్నారు. సమావేశంలో ఆర్ఐ వహిదా, బీఎల్‌ఓలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాల్లో తప్పులు రావొద్దు..

వేంసూరు: ఓటర్ల జాబితాలో తప్పులు లేకుండా చూడాలని కోరుతూ.. బీఆర్‌ఎస్ నాయకులు సోమవారం తహసీల్‌లో నిర్వహించిన ప్రజావాణిలో తహసీల్దార్ బాబ్జిప్రసాద్, ఎంపీడీఓ రమాదేవి లకు వేరువేరుగా వినతిపత్రాలు అందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరావు, మండల పార్టీ కార్యదర్శి వెంకటేశ్వరరావు, లచ్చన్నగూడెం సొసైటీ చైర్మన్ సోమిరెడ్డి, రమేష్, వెంకటకృష్ణారెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

స్వచ్ఛమైన తాగునీటినే అందించండి



మాట్లాడుతున్న మిషన్‌భగీరథ డీఈఈ జయలక్ష్మి

సత్తుపల్లిటౌన్: ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ సత్తుపల్లి డీఈఈ కె.జయలక్ష్మి అన్నారు. సోమవారం సత్తుపల్లిలోని మిషన్‌భగీరథ కార్యాలయంలో సత్తుపల్లి, వేంసూరు మండలాల స్థాయిలో గ్రామీణ మంచినీటి సరఫరా సహాయకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మోటార్ల మరమ్మతులకు గురైనప్పుడు చేపట్టాల్సిన చర్యలను మాస్టర్ ట్రెనర్లు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

మట్టి తవ్వకాలను అడ్డుకున్న తహసీల్దార్



గుట్టను పరిశీలిస్తున్న తహసీల్దార్ తఫ్జల్ హుస్సేన్

కొణిజర్ల: మండలంలోని దిద్దుపూడిలో అక్రమంగా చేపట్టిన మట్టి తవ్వకాలను తహసీల్దార్ తఫ్జల్ హుస్సేన్ అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దిద్దుపూడి సర్వేనంబర్ 81లో ఉన్న ఓ బోడు నుంచి గత రెండు రోజులుగా మట్టి తవ్వకాలు జరుపుతున్నట్లు స్థానికులు సమాచారం అందించడంతో.. ఆర్ఐ అశోక్‌తో కలిసి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ క్రమంలో సదరు వ్యక్తులు సీఎం పర్యటన సందర్భంగా తవ్వకాలు జరిగాయని తెలుపగా.. తహసీల్దార్ ఇకపై అక్రమ తవ్వకాలు నిలిపివేయాలన్నారు. రైతులు తమ ఆధారాలతో తహసీల్‌కి రావాలన్నారు.

అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి

వైరారూరల్/కారేపల్లి: అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్‌కార్డులు మంజూరు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, వీరభద్రం తెలిపారు. సోమవారం వైరారూరల్‌మండలంలోని ముసలిమడుగు గ్రామంలో, కారేపల్లి మండలంలోని చీమలపాడు, విశ్వనాథపల్లి గ్రామాల్లో నిర్వహించిన సీపీఎం గ్రామ మహాసభలో వారు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రం ప్రభుత్వం ప్రతి రైతుకు రూ.2 లక్షల రుణమాఫీ వర్తింపజేయాలన్నారు. ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం చీమలపాడు, విశ్వనాథపల్లి గ్రామాల నూతన అధ్యక్ష కార్యదర్శులను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలోషేక్.మొహిద్దిన్, నర్వనేని చిన్న సత్యనారాయణ, రామబ్రహ్మం, పుల్లయ్య, కార్యక్రమాల్లో నాయకులు నాగేశ్వరరావు, నరేందర్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన సీపీఎం గ్రామశాఖల సమావేశాలు..



మాట్లాడుతున్న దివ్వెల వీరయ్య

ఎర్రుపాలెం: మండలంలోని గ్రామాల్లో గత కొద్ది రోజులుగా నిర్వహిస్తున్న సీపీఎం గ్రామ శాఖల సమావేశాలు సోమవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య పాల్గొని పలు అంశాలను, స్థానిక సమస్యలను చర్చించారు. కార్యక్రమంలో మండల నాయకులు పెద్ద కోటేశ్వరరావు, జోగయ్య, వెంకట రామయ్య, సుబ్బారెడ్డి, తదితరులున్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో మైనార్టీ బాలుర ప్రతిభ



విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ప్రిన్సిపాల్ జితేష్ సాహిల్

కొణిజర్ల: ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో కొణిజర్ల మండలం అమ్మపాలెంలో గల తెలంగాణ మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల (ఖమ్మం) విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి సిల్వర్ మెడల్స్ గెలుచుకున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఎల్.జితేష్ సాహిల్ తెలిపారు. సోమవారం పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పాఠశాలకు చెందిన ఎస్‌కే ముబిన్ షాట్ పుట్‌లో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం సాధించాడని తెలిపారు. ఎస్‌కే అన్వర్ 100 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం సాధించినట్లు తెలిపారు. సందర్భంగా ఆయన విద్యార్థులను పీడీ రవికుమార్, పీఈటీ హరీష్‌లను అభినందించారు.

జోనల్‌స్థాయి పోటీలకు 'భరత్' విద్యార్థులు

మధిర: పట్టణంలోని భరత్ టెక్నో స్కూల్‌కు చెందిన విద్యార్థులు ఇటీవల మధిరలోని టీవీఎం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన మండలస్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచినట్లు భారత్ విద్యా సంస్థల డైరెక్టర్ శీలం వెంకటరెడ్డి తెలిపారు. మొత్తం 15 మంది విద్యార్థులు ఎంపిక కాగా.. వారితో పాటుగా.. శిక్షణ ఇచ్చిన పీఈటీలు నీలిమ, రవి లను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కోటేశ్వరరావు, ఉమా, డీన్ రవీందర్ రెడ్డి, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.



మధిర: విద్యార్థులతో పాఠశాల యాజమాన్యం

27న జోనల్‌స్థాయి క్రీడా పోటీలు..

కల్లూరు: ఈ నెల 27న సత్తుపల్లి జోనల్‌స్థాయి ఆటల పోటీలు కల్లూరు మినీ స్టేడియంలో జరుగనున్నట్లు క్రీడల నిర్వాహణ కార్యదర్శి పసుపులేటి వీరరాఘవయ్య సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పోటీలు నాలుగు మండలాల స్థాయిలో నిర్వహించబడతాయని, కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, వేంసూరు మండలాల్లో ఉన్నప్రతీ మండలం నుంచి ఒక టీము పాల్గొనబడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా హాజరు కావాలని, ఉదయం 9 గంటలకు గ్రౌండ్‌కు చేరుకోవాలని, ఒకే రోజు టోర్నమెంట్ ఉంటుందని తెలిపారు.

తల్లాడలో 24నుంచి..

తల్లాడ: ఈ నెల 24, 25 తేదీల్లో వైరా జోనల్ స్థాయిలో నాలుగు మండలాల పాఠశాల గేమ్స్ నిర్వహిస్తున్నట్లు జోనల్ గేమ్స్ కన్వీనర్ పి.ఎస్.ప్రసూన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తల్లాడ, ఏన్కూరు, వైరా, కొణిజర్ల మండలాల స్థాయిలో విద్యార్థులకు వివిధ రకాల గేమ్స్ తల్లాడ మండలం పినపాక డాన్‌బోస్కో పాఠశాలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ పోటీలు ప్రారంభానికి సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ముఖ్య అతిథిగా రానున్నట్లు తెలిపారు. విద్యార్థులు, క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె తెలిపారు.

బీటెక్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

సత్తుపల్లి: బీటెక్ రెండో సంవత్సరం ఫైనల్ ఇయర్ పరీక్ష ఫలితాల్లో సాయిస్ఫూర్తి కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. షేక్.రహీమత్‌పాషా, కనపర్తి గోపిచంద్, మోరంపూడి హేమంత్, జి.రామకృష్ణ, మానికల సాయికిరణ్, తొర్లపాటి రమ్య, ఎస్.ఇందు, పాలెం హరికీర్తి, సీహెచ్‌వీఎస్ అమృత వాగ్దేవి షేక్.సమీరా, చిరుమామిళ్ల వర్షిణి, చెన్ను సాయి హైథిలి, పందిటి తేజశ్రీలు మంచి ఫలితాలు సాధించారు. వీరికి కళాశాల చైర్మన్, రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారధిరెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విద, కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్‌రెడ్డి, హెచ్‌ఓడీలు పాముల శేఖర్‌బాబు అభినందించారు.